"డ్రైవరు గురయ్యా"

రచన: "పైర్ మన్"

పరుగెత్తే రైలుబండ్లు చూశారు. లైనుమీద రెండు స్టేషనుల్లో ఆగి వస్తూ వుండేవి కదూ!

పసుపు, ఎరుపు, ఆకుపచ్చ గంగు చిహ్నాలు, వంకర టింకర లైన్లు, పెద్ద పెద్ద యింజనులు, బండిని పోనిచ్చేందుకు వాళ్ళే కర్రలు, ఈ భూతం యీలల గందరగోళమంతా గజబిజిగా వున్నా చాలా తమాషాగా వుంటాయి. మన శరీరంలోని రక్తకణాల్లోనుంచి చురుకుగా నెత్తురు ఎంత వేగంగా పరుగెడుతుందో అల్లాగే శరీరంలోని రైల్వే లైనులగుండా సరుకులు మనుష్యులు ఒక చోటునుంచి మరో చోటు కు పోతూంటారు.

పరుగెత్తే రైలుబండ్లు గురించి రెండు ముఖ్య విషయాలు జ్ఞాపకం వుంచుకోవాలి. సరుకులను నష్టంగాకుండా చూడ్డం శరీరంలోని అన్నిచోట్లకు చేరటం. మనుష్యులు ప్రయాణం చేస్తున్నప్పుడు ఏపాటి వ్యవధానం కూడా జరక్కుండా చూడ్డం.

ప్రమాదాలు జరక్కుండా ఎంతో శ్రద్ధతీసుకున్నప్పటికీ వొక్కొక్కప్పుడు ఘోరమైన తప్పిదాలు పొరబాట్లవల్ల పెద్ద పెద్దరకం ప్రమాదాలు జరుగుతాయి. అప్పుడు మనుష్యుల నష్టపోవటం మీరు పత్రికల్లో అప్పుడప్పుడు చదవేవుంటారు.

ఓమాటు ఏం జరిగిందంటే—

మద్రాసు మెయిలు కలకత్తా వైపు నుంచి తీరవేగంతో వస్తున్నది. మెయిలంటే సామాన్యమా?

ఆడవాళ్ళు పిల్లలూ వేళ్ళాడ్డీ మైళ్లు ప్రయాణం చేసేవాళ్ళూ, పెద్ద పెద్దవుద్యోగులూ, మంత్రులూ-గొప్పవాళ్ళు శతమంది ప్రయాణం చేస్తూంటారు. కాని వాళ్ళను క్షేమంగా వారివారి చోట్లకు దిగబెట్టడం ఎంతో మెరుకువ కల్గి సామర్థ్యంలో కూడనుకొన్న పని అన్ని వేలమంది ప్రాణాలు డ్రైవరుకు గురయ్యా గుప్పిట్లో వుంటాయని చెబితే నమ్మశక్యం కదూ.

ఈ మెయిలు డ్రైవరు గురయ్యా చదువుకోలేదు. బండి నడపడానికి మంచి దిట్టమైన మనస్సు కాయిలాంటి గుండె కావాలి. నిశానీదారు గురయ్యా, వెయ్యి రూపాయల జీతంతీసుకునే గురయ్యను గనక మీరు చూస్తే—

అబ్బే యితనిబట్టి మనిషి అని జ్ఞాపకం వస్తుంది.

చింపిరిజుట్టూ, నీలిచొక్కా, నీలి లాగూ బండబూట్లూ - నోట్లో లంకపుగాకుచుట్టా - కోపంవస్తే మరిబండ బూతులే నోటంటవచ్చేవి. అతను ఇంజను బోర్డుమీద నిలబడితే పాలాకుస్తీకూడా లెక్కచెయ్యడు. ఇక అతని లాగూబెల్టుకి పోలీసుగడియారం సదా వ్రేలాడుతూంటుంది. అంతా నిముషాలూ సెకన్ల దగ్గర్నుంచీ లెక్క. అతను రైలుయింజన్ ప్రాణంగా మారుతుంటాడు. దానికి కావలసిన బొగ్గును చక్కగా చిన్నచిన్న ముక్కలుగా కొట్టివేయించు తుంటాడు. కావలసిన నీళ్ళను భద్రంగా నింపుకొని మంచిజాగ్రత్తతుడ్డాడు. డబ్బాల్లో చమురు తన చేతుల్లో పోసుకుని, ఓమారు అన్ని పరీక్షలూ చూసి తృప్తి డ్డాగాని బండిని వదలడు. బండి కొప్పి దన్నా ఆదిరిబలం తగ్గిందన్నా గురయ్యా గిలగిల్లాడి పోతాడు. చాలా ముఖ్యమైన సంగతే మిటంటే 'హాయ్యామ్' (శ్రద్ధా) వ్రేలుల్లాగానే బండి ఎంతవేగంలోవున్నా రక్షకుడ నిలచిపోవాలి. హాయ్యామ్ పేచీబెట్టిందా యిన్ని వేల ప్రాణాలూ హరోహరి కావల్సిందే

రెండుస్టేషన్ల మధ్య-వొకే రైలు మార్గంగుండా ఎప్పుడూ వొకబండి పోకడానికి మాత్రమే అనుమతి వుంటుంది. లైనుఖాళీలేని అధికారులు బండిపోకడానికి అనుమతియిచ్చాకే ఏరైలుబండిగాని వొక స్టేషనుదిలి రెండవస్టేషనువైపు పరుగెడ్తుంది. పొరబాటుని రెండువైపులనుంచీ కూడా ఆటోరైలూ యిటోరైలూ ఎదురెదురుగా వొకే లైనుమీద వచ్చేలబడ్డాయో... ఫలితం... ఘోర ప్రమాదం... రైల్వే సిబ్బంది యావత్తూ అరెస్టు కావటం, జైళ్ళలో కఠిన శిక్షలపాలు కావటం జరిగితీరతుంది.

ఇల్లాంటిదే పోమారు మద్రాసు మెయిలుకు మరో గూడ్సుబండికి వొకే లైనుమీద ఎదురుగా వస్తూ వుండేవి. ఒకవేళ గురయ్యా చేతుల్లో ఆ బండి వుండి వుంటే ఆ ప్రమాదం జరగకుండా తప్పించి వుండేవాడు. కాని ఆ రోజు గురయ్యా బండిమీద లేకపోవటం వల్ల ఆ ప్రమాదం జరిగింది.

గూడ్సు బండికి చాలా పెట్టెలుంటాయి. వొక గార్డు పెట్టెలో బండిని ఆపేశక్తిని పరీక్షించకుండా వదలటం మరో పొరబాటు జరిగిపోయింది. అంటే ఒక్కమాటు కొంత వేగంతో బండిని వదిలాక దాన్ని ఆపేశక్తి డ్రైవరుకి లేదన్నమాట!

అసలు గూడ్సుబండి యితరుల స్టేషన్లోనాగి, రెండవస్టేషనుంచి మైలు బండి యీ స్టేషనుకు వచ్చాక తన ఖాళీలైనుమీద రెండవ స్టేషనుకు పోవాలి.

కాని, ఎప్పుడైతే మొదటి స్టేషను వస్తూన్నప్పుడు ప్రేకుపేకిగా బండి ఆగలేదో గూడ్సు డ్రైవరూ గార్డూ కూడా బిక్కచచ్చిపోయి తామయింకా యింజన్లో బొగ్గుపేసే మనిషి ముగ్గురూ చనిపోవటం ఖాయమని నిర్ధారణకు వచ్చేశారు.

గూడ్సుబండి ఆగకలసినప్పుడుకూడ ఆగకుండా రామబాణంలా పరుగెత్తి పోతూన్నప్పుడు పాపం! ఆ చిన్న స్టేషన్లోని సిబ్బంది యావత్తూ ఆదుర్దాగా ప్లాటుఫారంమీదకు వచ్చి నుడ్డప్పగించి చూస్తూ నిలబడి పోయారు.

మృత్యువు మహాభయంకరంగా మనుష్య కళ్ళల్నించి కట్టల్ని తైచుకుని పరిగెడ్తోంది.

గూడ్సు డ్రైవరు చేసేదేమీలేక - నిస్సహాయుడై వదలకుండా ప్రమాద సూచనం సైరన్ వేస్తూ పోతున్నాడు

బళ్ళ రాకపోకల్ని కట్టడిచేసే అధికారిని కంట్రోలరు అంటారు. అతడు కూడా కాబిన్‌లోంచి టెల్లిఫోన్ తలకేసు కొట్టుకుంటూ యిక కొన్ని నిముషాల్లో జరగబోయే దారుణ ప్రమాదాన్ని తెలుసుకుని గగ్గోలు పడిపోతున్నాడు.

మహా భయంకరంగా అచ్చకుంటూ మృత్యువులా విశాఖపైపు ఆగకుండా పరుగెత్తే గూడ్సుబండికి- సరిగా ఎదురుగా యాభైమైళ్ళ వేగంతో, పిల్లలతో పాపలతో, యువకులతో వృద్ధులతో, ధనికులతో, పేదలతో రకరకాల మనుష్యులతో, వేలాది జీవాలతో, ఎంతో తంతెను గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకుంటూవుతే ఆశలతో మహావేగంతో పరుగెట్టుకొస్తున్న మద్రాసు మెయిలు.

ఈ రెంటికీ ఎడం రెండు వందల గజాలు! ఇన్నివేలమంది ప్రయాణీకుల ఆయుస్సు రెండు వందల గజాలు - అంటే యిక మాడు క్షణాల్లు మిషాలు!

కళ్లు మూసుకుంటే రెప్పపాటు కాలంకడిస్తే - తుండాలు, మొండాలు పచ్చినెత్తురు బోర్లపడ్డ పెట్టెల క్రింద నుంచి హాహాకారాలు - అయితే!

మృత్యువు! ప్రళయం! బీభత్సం!

మెయిలు డ్రైవరు గురయ్యా-నిశానీ గురయ్యా - నిశ్శబ్ద వెయ్యిరూపాయల గురయ్యా - రెండు వందల గజాల దూరంలో మహాభీకరంగా ప్రళయాన్ని చూస్తూ దిక్కులు దద్దరిల్లేలా అరుస్తూ వస్తూన్న బ్రహ్మరాక్షసి లాంటిదాన్ని చూశాడు

రెండు వేల ప్రాణాలను యిముడ్చుకున్న గుప్పెట ఆ బొగ్గు నుసిషికూలీ, అపండితుడు, రెబ్బలేటరును యావచ్ఛక్తి వినియోగించి నొక్కాడు- మెయిలు ఆగిపోయింది.

అంటే మృత్యువు యాభై గజాలు వెనక్కి వెళ్ళి వేగంతో అచ్చుకుంటూ ముందుకు చూడకుండా, డ్రైవరు గురయ్యా ఒక్కసారి ప్రేకుతో [illegible] బండి మైలు తిరుముకోసోంది.

అదేసమయంలో మెయిలు డ్రైవరు ఒక్కసారి వెనక్కు చూశాడు.

నాప్రాణాలు కాపాడ్డం దూరం ఒక్కమాట యావత్ప్రాణాలే సుఖంది!

ఒక్క నూటయాభై!

ఓస్వామీ! గురయ్యా-నీకు పెళ్ళాం పిల్లలు గుర్తుకొచ్చటం లేదయ్యా! రెగ్యులేటరు కదిలేసి బండిలోంచి దూకేసెయ్.

'బ్రతికియుండిన సుఖము- బడయ వచ్చు చస్తేచస్తారు. జరిగే విశాఖం ఎల్లాగూ జరుగుతుంది.'

గురయ్యా దీక్షగా ముందుకు చూస్తున్నాడు బండియొక్క వేగం తగ్గలేదు హెచ్చులేదు. రెగ్యులేటరు మీదికియి కర్తవ్యాన్ని బోధిస్తోంది. గురయ్యా! నువ్వు తుక్కుతుక్కుయి కాలిపో. కాని నీచేయి యీ రెగ్యులేటరునుంచి కదలదు. నువ్వు బట్టి బొగ్గుగనిషిని - మూలీని- నువ్ చస్తే శేషానికేం నష్టం లేదు.

కానిపాపం మెయిల్లో ప్రయాణీకులు

వెన్నెలరేయి

పత్రాయితోస్లు వచ్చుకుని తింటున్నారు. హాయిగా పడుకుని పుస్తకాలు, పత్రికలు చదువుకొంటున్నారు. జేబుదొంగలు, ముష్టివాళ్ళు, పవిత్రులు, అపవిత్రులు అంతా కాలంతో పాటుక్కి పరిగెడ్తూన్నారు. తల్లులు పిల్లల్ని హృదయానికు హత్తుకొంటున్నారు.

కొంతమంది రైలు బళ్ళో పెనక్కి పరుగెట్టడం గమనించారు. కాని అర్థం కాలేదు.

గురయ్యా నాపుకీ ప్రతుక్కి మధ్య గల మూటయాభై గజాలనుంచి వొక్క అంగుళంమేర కదలలేదు. ఈ మహా సంగ్రామం వొక్క అరగంటపాటు జరిగింది.

మద్రాసు మెయిలరివ్వున బయల్దేరిన స్టేషను ప్లాట్ ఫారంమీదకువచ్చేసింది.

మహామృత్యువును గురయ్యా జయించాడు

గూడ్సుబండీ రొప్పుతుంటూ రెండవ లైనుమీద నిల్చిపోయింది

మెయిలు డ్రైవరు గురయ్యా రెగ్యులేటరును ఈ బాహువుల్తో కౌగిలించుకుని యింజన్లోంచి దూకాడు

గురయ్యను రెల్వేసిబ్బంది, ప్రయాణీకులు వంతులేసుకుని బుజాలమీద దెక్కించుకుని ప్లాట్ ఫారంమీద కరుగులెట్టారు.

పిల్లలు, పాపలు, స్త్రీలు, వృద్ధులు, యువకులంతా మృత్యుగహ్వారంలోంచి ఆనందంతో ఆ బొగ్గు మనిషివొక్కా మనిషివైపు చూశారు.

గురయ్యా పిచ్చిగా నవ్వేస్తున్నాడు. ఆ ప్రయాణీకులు, ఎన్ని తరాలు యేంబేసి గురయ్యా ఋణం తీర్చుకుంటారు?

ప్రభువ్వాం గురయ్యా ఋణం తీర్చుకుంది-

యాభై రూపాయల కట్నం, ఒక సర్టిఫికెట్టు మాత్రమే. కాని గురయ్యా ఒక లంగపుగాకు చుట్ట ఎక్కడన్నా దొరికితే భాగు టుందనుకున్నాడు. అది మాత్రం ఎక్కడా లేదు.

చిన్నగాడు



రెండో పిల్లి...

ఒకగ్రామంలో యిద్దరు దొంగలు వుటూవుండేవారు. ఒకవాడు రాముడు మరొకవాడు రాయుడు!...రాయుడు పట్టి మెండ్రు... తెలివితక్కువవాడు! రాముడుమాత్రం మంచి తెలివయినవాడు!!

ఒకరోజు రాముడూ...రాయుడూ యిద్దరూ శేషయ్యశెట్టి యింటికి దొంగతనానికి వెళ్ళారు!

"ఒరేయ్! శేషూ లోనికివస్తానురా" అన్నాడు రాయుడు ముక్కు తుడుచుకుంటూ - అంటే, రాయుడు మాటాలాడగాలబడుతుంటుంటే, రాముడు లోనికి వెళ్ళి దోచుకువస్తే...తీసుకు ఉడాయించడం అలవాటు!

సరే - ఇద్దరూ యింట్లోకిదూరారు. శేషయ్య నిద్దరోతున్నాడు - రాముడు మెల్లగా తాళంచెవులకోసం వెళ్ళాడు- ఆ చీట్లో 'కంగ్'మని కాలు తగిలి పడిపోయింది గ్లాసు!...ఆ చప్పుడికి శేషయ్య లేచి 'ఎవరూ?' అన్నాడు. వెంటనే రాముడు మంచం క్రిందకు దూరిపోయి "మ్యావ్" మన్నాడు- శేషయ్య పిల్లేనుకొని "ఛీ...ఛీ...!" అని అటుతిరిగి పడుకున్నాడు.

ఇంతలో రాయుడు కూడా ఏ చెంబో ..తోసేశాడు శేషయ్య ఉలిక్కిపడి బిగ్గరగా 'ఎవరూ?' అన్నాడు. — దాంతో రాయుడు బెదిరిపోయి, "ఎ...ఎచ్చే.. నేను... రెండోపిల్లిని! ...పడుకోండి... మ్యావ్...!!" అన్నాడు

దాంతో..."దొంగలు! దొంగలు!!" అంటూ కేకలేశాడు శేషయ్య! ఇంకేముంది వలంగురూపచ్చి రాముణ్ని, రాయుణ్ని పట్టుకున్నారు!

— సుబ్బారావుశాస్త్రి.

బట్టిప్రోలు

కొత్తపేటలో బాలసంఘం స్థాపించాం 42 మంది బాలురం సంఘంలో జేరాం. ఇంకా కొత్తవాళ్ళను జేర్చటానికి ప్రయత్నిస్తున్నాం ప్రతి ఆదివారం సమావేశమయి చిన్నారి లోకం చదవడం, సభ్యులు రాసిన కథలను చదవడం కార్యక్రమం అందరి అభిప్రాయాల్ని తెలుసుకుంటున్నాం. మా సంఘానికి అధ్యక్షుడుగా దివి వెంకట సుబ్బారావును, కార్యదర్శిగా కొడాలి రామారావును, బూదాటి వెంకటరత్నం, దివి గాంధీ ప్రసాద్ తిరువీధుల జగన్మోహన్ రావుగార్లను కార్యవర్గంగా ఎన్నుకొన్నాం. దీపావళికి 13, 14 తేదీలలో చెడుగుడు, పరుగు ఆటలపోటీలు ఏర్పాటుచేశాం సభ్యులు తా ఉత్సాహంగా పాల్గొన్నారు. 14 తేదీ మధ్యాహ్నం మా గ్రామంలోని మద్దుల వెంకటగిరిరావు, పొట్కూరు వెళ్ళి అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంముందు ఆయన త్యాగ దీక్షనుగురించి సభ్యులకుచెప్పి అమరజీవి పొట్టి శ్రీరాములకు జోహార్లర్పించి, పురాతనమైన బౌద్ధస్థూపానికి చేరుకున్నాం. చిన్న కొండలా ఎత్తుగావున్న ఆ దిబ్బపైకి అందరం క్రాకిపోయి గుబురుగా పెరిగిన పచ్చిగడ్డిలో ఆనందంతో ఆటలాడాం బౌద్ధస్థూపంయొక్క చరిత్ర తెలుసుకొన్నాం చల్లగా సాయంత్రానికి ఇళ్ళకు జేరుకున్నాం సంక్రాంతికి వైజ్ఞానిక పోటీలు, చెడుగుడు, పరుగు, దస్తూరి, కథలు, పాటలు, ముగ్గులు పోటీలు జరపదలచుకున్నాం.

వెల్లటూరులో "అమరజీవి రామారావు" వర్ధంతి సందర్భంలో జరిగిన వైజ్ఞానిక పోటీలలో విరాసు సభ్యులతో బాలసంఘ సభ్యులతో కూడిన "కస్తూరి బాలాభ్యుదయ నాట్యమండలి" "గిన్నావాలా" నాటిక ప్రదర్శించారు. దానికి ప్రత్యేక బహుమతిగా ఒక కెండిపళేశం బహూకరించారు. విశాలాంధ్రలో ప్రచురించిన "మార్పు" నాటికనుగూడ నేర్చుకుంటున్నారు

తలమంచి

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా తలమంచి బాలాభ్యుదయ నాట్యమండలి ట. శేషగిరిరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. మాదిశెట్టి వెంకటసుబ్బయ్య అధ్యక్షులుగా, పెరూరు కోటేశ్వరరావుడు కార్యదర్శిగా ఎన్నుకొన్నారు. సంక్రాంతికి నాటిక పదర్శన మిచ్చుటకు, దాసరి మదుగు యువజన మహాసభకు ప్రతినిధులను పంపుటకు తీర్మానాలు చేసుకొన్నారు.

కర్నూలు

కర్నూలులో ఇటీవల ఏర్పడిన 'చిన్నారిలోకం'లో ఎస్ సీతారామరెడ్డి అధ్యక్షుడుగా, టి. భాగేశ్వరరావు కార్యదర్శిగా, పి. నాగేశ్వరరావు, ఎస్. రామమూర్తి, బి. పవారన్న ఎస్. నరేంద్రనాథరెడ్డి, టి. గణేశం కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ప్రతి ఆదివారం ఆటపాటల పోటీలు జరుపుతూ, బాల ప్రపంచం అనే వ్రాతపత్రికను నడుపుటకు నిర్ణయించారు.

విశేషాలు-వింతలు

భూగోళం ఏ ఆధారం లేకుండా తిరుగుడమే వొక వింత. ఆ భూగోళంపై ఇంకా అనేక వింతలు విజ్ఞాన శాస్త్రాభివృద్ధి అయినకొద్దీ వింతలలోని విశేషాలన్నీ కనుగొనబడుతున్నాయి. ప్రకృతిలోని వింతలుశాక, మానవునిచే కల్పితమైన వింతలుకూడ అనేకం కలవు. ఇటివానిని కొన్నిటిని వివరిస్తాను.

"ప్రపంచంలో ఏడువింతలు!" అను పేరిట ప్రఖ్యాతమైన వింతలు ఇవి: (1) ఈజిప్టులోని పిరమిడ్సు. (2) బేబిలన్ నగరపు వ్రేలాడు ఉద్యాన వనములు. (3) ఒలంపియాలోని జూపిటర్ విగ్రహము. (4) ప్రాచీన అర్టెమిస్ దేవాలయము. (5) రోడస్ ద్వీపమందలి అపాలో విగ్రహము. (6) అలెగ్జాండ్రియాలోని లైట్ హౌస్. (7) హలికార్నాసస్ నందలి గొప్ప గోరి.

ఈజిప్టునందు నైలునదికి పశ్చిమ ప్రాంతములో క్రీ. పూ. 3500 - 18 సంవత్సరముల మధ్య విశాలములైన ఈ పిరమిడ్సు అనబడు గోరీలునిర్మింపబడినవి. పిరమిడ్సు చాలా పెడల్పు, ఎత్తు అయినటువంటివి. వీనిలో అన్నిటికంటె ఎత్తయినది 13 ఎకరముల వైశాల్యము, 450 అడుగుల ఎత్తుకలిగి యున్నది. కైరో నగరానికి సమీపంలోనే ఈ పిరమిడ్సు వున్నవి.

వ్రేలాడు వనములు అను పేరేకాని నిజానికి అవి వ్రేలాడేవి కావు. సెమిరామస్ అను పౌరాణిక రాణిపేరిట బ్యాబిలన్ నగరంలోని ఉన్నత భవనాలపై అద్భుతమైన ఈఉద్యాన వనములు క్రీ. పూ. 655 లో నిబుచోడ్ నెజర్ అను రాజుచే నాటబడినవి.

ప్రఖ్యాత గ్రీకు శిల్పి ఫిడియాస్ చే క్రీ. పూ. 5 వ శతాబ్దములో ఒలంపియాలోని జూపిటర్ విగ్రహము చెక్కబడినది. నైరుతి గ్రీకులో ఒలెంపిక్ ఆటలు జరిగినచోట ఇది వున్నది.

క్రీ. పూ. 356 లోనే అర్టెమిస్ ప్రాచీన దేవాలయము మంటకలసి పోయినది. రంగురంగులచలువరాతితో, క్రీ.పూ. 5 వ శతాబ్దంలో పశ్చిమ ఆసియా మైనరులోని ఎఫిసస్ నగరంలో ఈ దేవాలయము కట్టబడినది.ఇది 425 అ. పొడవు, 225 అ. వెడల్పుతో విశాలమైయుండెను.

అయిదవది రోడస్ ద్వీపమందలి అపాలో విగ్రహము. క్రీ. పూ. 280 సంవత్సరమున కంచులోహముతో చేయబడిన ఈ విగ్రహము ఎత్తు 108 అడుగులు క్రీ. పూ. 224 లోనే ఇది భూకంపంవలన ధ్వంసం అయిపోయింది.

ఈజిప్టునందలి అలెగ్జాండ్రియా రేవులో క్రీ. పూ. 265-247 ల మధ్యకాలంలో లైట్ హౌస్ టాల్మీ అను రాజుచేకట్టించబడినది. 400 అ. ఎత్తుగల ఈదీపస్తంభంవూర్తిగా చలువరాతిది. ఇది క్రీ. శ. 1375 భూకంపం వలన నేలమట్టమయిపోయింది.

చిత్రకారుడు: మోరా చినబ్రహ్మయ్య

చివరదిహాలికార్నాసస్ నందలి గొప్పగోరి. ఆసియా మైనరులో క్రీ. పూ. 352 ప్రాంతాన అర్టెమిస్యా అను రాణిచే ఆమెభర్త కొరకై 140 అడుగుల ఎత్తుగల చలువరాతి గోరికట్టించ బడినది. ఇది కూడ 12, 15 శతాబ్దముల మధ్య కాలంలో భూకంపముచే ధ్వంసం కాబడ్డది.

ఇవికాకుండా తాజ్ మహాలు, చీనాగోడ మొదలగు ప్రాచీన అద్భుత కట్టడాలు అనేకం ఇంకా కలవు ఉత్తరచీనా,మంగోలియా సరిహద్దు పొడవునా కట్టబడిన చీనాగోడ పొడవు1400 మైళ్ళు. ఈ గోడపై 10 గజాల దూరాని కొక 40 అ. ఎత్తుగల బురుజు కట్టబడినది. అందాన్ని చిందించే పాలరాతి తాజ్ మహాలును గురించి మనందరికి తెలుసు.

పైనుదహరించిన ప్రాచీన కట్టడాలకు చాలా ప్రాముఖ్యత వుంది. ఆ ప్రాముఖ్యత వాటికి వానిని నిర్మించిన రాజుల, రాణులను గూర్చినదికాదు. వానిని నిర్మించిన కార్మికుల, శిల్పుల ప్రతిభకు చెందినదా ప్రాముఖ్యత. నాగరికతయొక్క పుట్టుక దినాలలోనే యంత్రాలు మొదలైనవి లేనిరోజుల్లో ఇటువంటి అద్భుతమైన, మహోన్నతమైన కట్టడాల నిర్మాణం జరిగింది. కాని నేడవి మనముందు శిథిలావస్థలోనున్నవి. ఇవి ఆనాటి అమానవ్యపు నాగరికతకు చిహ్నాలు.

ది. ప్రభాకర్

మద్రాసు

మద్రాసులోని ఆంధ్ర యువజన గ్రంథాలయ కార్యనిర్వాహకవర్గం ఈ నెల 1 వ తేదీన సమావేశమై తమిళనాడు తుఫాను బాధితులకు రు. 15 అ విరాళంగా పంపడానికి తీర్మానించింది.

ఉయ్యాల!

రచన: "రణ్" పార్వతీపురం.

ఉయ్యాలా! జంపాలా!!
మట్టి చెట్టు కొమ్మకీ...
మా తాత కట్టెడు!
ఉయ్యాలా! జంపాలా!!
ఆకుల్తో కొమ్మల్తో...
అంటుకొని ఊగాలి!
ఉయ్యాలా! జంపాలా!!
గాలికన్న వేగంగా...
తూలిపోయి ఊగాలి!
ఉయ్యాలా! జంపాలా!!
గాలిలోన తేలిపోయి...
గగనాని కెగరాలి!
ఉయ్యాలా! జంపాలా!!
వెన్నెల్లో ఊగాలి...
చిన్నారి బాలలము!
ఉయ్యాలా! జంపాలా!!

జొజ్జవరపు పుల్లయ్య, ఉప్పలపాడు.

మీరు రాసిన చిరజీవా సరైనదే. బాలసాహిత్యానికి 'విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2' అనే చిరజీవాహుతు రాయండి. మీరుకోరిన వివరాలు వారు పంపగలరు.

తునివాడ భూపతి, కోమట్లపేట, ఒరిస్సా.

ఎవరో ఏదో ప్రచారం చేసినంత మాత్రాన 'బాలసంఘాల' అభివృద్ధిని ఎవరూ ఆపలేరు. ముసలివాళ్ళు, మతిమాలినవాళ్ళు పిల్లల్ని చులకన చేయగలగడం అసాధ్యం. కరకర పొడిచే నూర్యుణ్ణి, ఎదురుగా నుంచుని 'నువు ఉదయించకు' అని చేతులు అడ్డంపెటితే సూర్యుడు ఆగుతాడా? సూర్యోదయం ఎంతో నిజమో, భవిష్యత్తు పిల్లలదే అన్నది కూడా అంత గట్టినిజం. చిన్నారిలోకం ఫోటో ఆల్బం విడిగా దొరకదు. మీ చుట్టుప్రక్కలనున్న కోయిలా, గోండులు జాతుల బాలబాలికల జీవితవిశేషాలు రాస్తానన్నావు. చాలా సంతోషం. ముఖ్యంగా వాళ్ళ భాషల్లో వుండే పిల్లలపాటలు, తల్లుల పాటలు రాసుకొని, వాటికి తెలుగు తాత్పర్యంతో సహా రాసి పంపండి అది చాలా మంచిపని. వాళ్ళల్లో ఇంకా వదలని పాడు అలవాట్లు వాళ్ళలోవున్న గొప్ప సుగుణాలు అన్నీ రాయండి. విశాలాంధ్ర వచ్చి తీరుతుంది. దాన్ని ఆపగలవారు ఎవరూ లేరు. చిన్నారిలోకంపట్ల మీరు చూపిన ఉత్సాహానికి చాలా సంతోషాన్ని తెలియజేస్తున్నాను.

వై. సీతారామయ్య, కాకుమాను.

నీవు తయారుచేసిన జోతిష్యం పంపకర్దు. ఎమంటే, మన చిన్నారిలోకం జ్యోతిష్యాన్ని కోరడంలేదు మీలాంటి వారందరూ కష్టపడి కృషిచేయ వలసిందిగా కోరుతోంది. మనబాలలు కష్టించి కృషిచేసి పైకివచ్చినవారే కాని, అదృష్టాన్ని నమ్ముకుని చేతులు ముడుచుకూచోవడం పనికిరాదు.

నెల్లుట్ల నవీనచంద్ర, హైదరాబాదు.

"నేటి పరిస్థితుల్లో మన దేశంలో అన్నిచోట్ల సహవిద్య (కో ఎడ్యుకేషన్) ఉండడం అవసరమని నా అభిప్రాయం. మీ రేమంటారు?

ఇపుడు ప్రత్యేకించి ఉన్నచోట్ల తప్ప, తతిమ్మాచోట్ల సహవిద్య ఉండనే వుంది. సహవిద్యవల్ల వచ్చే కష్టనష్టాలను కొన్నింటిని నివారుకోగలుగుతున్నారు. కష్టనష్టాలు ఉన్నప్పటికీ సహవిద్యవల్ల జాతీయ జీవితానికి, పరస్పర మర్యాద పద్ధతులకి మంచి అవకాశం ఉంటుంది. ఇప్పుడు నివారుకు మూలమైన కారణాలు అన్నీ విద్యాసంస్థల నిర్వహణనుబట్టి, మన జాగ్రత్తలనుబట్టి నివారించవచ్చు. ఏవో కొద్దికారణాలను పురస్కరించుకొని సహవిద్య కూడదనరాదు సహవిద్య తప్పనిసరిగా మంచిది. ఆరోగ్యకరం కూడాను.

రాజారావు, తుని

ఇందులో ఈ సంచికలోనే వ్రాతపత్రికలను గురించి ఒక వ్యాసం ప్రచురిస్తున్నాం చూడండి.

వ్రాత పత్రికలు, నడవే పద్ధతి

చాలామంది దృష్టిలో వ్రాతపత్రికలంటే చాలా చులకనగా చూస్తుంటారు. కాని నిజంగా ఆలోచించేట్లయితే అచ్చు పత్రికలకన్నా వ్రాతపత్రికల నిర్వహణే కష్టతరమయినది. అచ్చు యంత్రము అణ కనిపెట్టకపూర్వమునుండి మనభాషయందు లిఖిత గ్రంథములు రచింపబడుచున్నందున వ్రాత పద్ధతి మన ప్రాచీన రచనా విధానాన్ని సూచిస్తుంది. పై పెచ్చు ఆ పద్ధతిలో వ్రాత పత్రికలు నడపటము బాలురు, విద్యార్థులు మొదలగు వారి కనుకూలంగాను ఆర్థికదృష్ట్యా తక్కువ వ్యయంతో నడపటానికి అవకాశం కలుగచేస్తుంది ఆ కారణం వల్ల బాలురు, విద్యార్థులు, అందరూ వ్రాతపత్రికలను నడపటం ఒక ప్రత్యేక కళగా భావించి కృషిచేసి, తద్వారా తమ రచనా పాటవాన్ని అభివృద్ధి చేసుకొనుటకు ఎంతయినా వీలుంది. అయితే ఆ వ్రాతపత్రికలను నడిపే పద్ధతి ఏమిటి?

వ్రాతపత్రిక నడపదలచుకున్నప్పుడు, దానికి సంబంధించిన వ్యక్తులు సాధారణంగా నలుగురో, ఐదుగురో కలిసి ఒక సంఘంగాచేరి అందులో ఒకర్ని కొంత విశాలజ్ఞానం, అన్ని రంగాలపట్ల అభిరుచి, స్వతంత్ర రచనా శక్తి కలవారిని సంపాదకునిగా ఎన్నుకోవటం మంచిది. మిగిలిన సంఘసభ్యులలో ఎక్కువగా చక్కని వ్రాతవ్రాసేవారు, చిత్రకారులూ - వుంటే పత్రికా నిర్వహణ చాలా తేలికగా వుంటుంది. ఈ సంఘం సమావేశమయిన తర్వాత ఆలోచించాల్సిన విషయం, 'మనము నడపదలచుకున్న పత్రిక విషయాలకు సంబంధించినదయి వుండాలి?' అన్నది ముఖ్యంగా ఆలోచించాల్సి వుంటుంది. అది బాల వినోద సాహిత్యానికి, విద్యార్థులకు, అభ్యుదయ సాహిత్యానికి సంబంధించి, పత్రిక లక్ష్యోద్దేశ్యాని కనుగుణంగా ఒకపేరు పెట్టుకోవలెను. పత్రికపేరు ఆకర్షణీయంగాను, పేరులోనే పత్రికయొక్క నిర్వహణోద్దేశ్యం తెలిసికొనగలిగేట్లుగా వుండటం మంచిది. ఆ తర్వాత తమకుండే అవకాశాన్ని పురస్కరించుకొని, వారపత్రికగానో, పక్షపత్రికగానో మాసపత్రికగానో, త్రైమాసపత్రికగానో నడపవలెనని నిర్ణయించుకోవటం ముఖ్యం. సాధారణంగా వ్రాతపత్రికలను తీసుకొనవటములో ఆలస్యమయ్యే అవకాశాలున్నవి కాబట్టి మాసపత్రికలుగానో, త్రైమాసపత్రికలుగానో నిర్ణయిస్తే భవిష్యత్తులో పత్రికా నిర్వహణ సులభతరంగా వుంటుంది.

ఇక అన్నిటికన్నా ముఖ్యమయినది పత్రికలలో ప్రచురించదలచిన రచనలను ఎన్నుకోవటం అచ్చుపత్రికల్లాగా వ్రాతపత్రికలకు ప్రచారముండదు. రచయితలు స్వతంత్రంగా దూర ప్రదేశాలనుండి తమ రచనలను పంపటానికి అవకాశముండదు. అలాంటప్పుడు వ్రాతపత్రికలు చాలా భాగం స్థానిక రచయితలమీద ఆధారపడవలసి వుంటుంది కాబట్టి ఎక్కువ విద్యార్థులు, బాలురు మొదలగువారికి ప్రోత్సాహము కలుగజేసి, చిన్న చిన్న బహుమతులు - శక్తిని తగినట్లుగా - ఏర్పరచి పోటీద్వారా బాలురు, విద్యార్థుల దృష్టి కార్షించి వారి రచనా శక్తిని పెంపొందించటానికి తోడ్పడాలి వారి రచనల్లో తప్పులుండే పక్షంలో వారిని నిరుత్సాహపరచకుండా వీలయినంతో వరకు సవరించి ప్రచురించవలసి వుంటుంది మిగత ఏ కొద్ది భాగమో అందుబాటులో వుండే పెద్ద రచయితలవద్ద సేకరించి ప్రచురించిన పిమ్మటంటుంది ఆ తర్వాత పత్రికలో ఆకర్షణీయమయిన విజ్ఞాన విషయాలు, కథలు, గేయాలు, నాటికలు, పిల్లల ఆలోచనా శక్తికి సరిపోయ్యేట్లు అందులో పొందుపరచటం, అన్ని విధాల విజ్ఞాన అభివృద్ధికి, కాలక్షేపానికి తోడ్పడుతుంది మధ్యలో ఆక్కడక్కడా బొమ్మలు కూడా వుంటే పత్రిక అందంగా ఆకర్షణీయంగా తయారవటానికి అవకాశముంది. ప్ర